ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 23.07.2026 సమయం:12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. పరీక్షా పత్రాల లీకేజీకి పాల్పడిన వారిపై త్వరితగతిన కఠిన చర్యలు తీసుకునేందుకు వీలుగా, ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు.
2. సింధు నది జలాల ఒప్పందం సుస్పష్టమైనది, సమగ్రమైనదని, ఇందుకు సంబంధించి, సీమాంతర ఉగ్రవాదానికి పాల్పడుతున్న పాక్ వ్యాఖ్యలు అర్థరహితంగా మారాయని ఐక్య రాజ్య సమితికి భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీష్ చెప్పారు.
3. మూడు దేశాల పర్యటన తుది అంకంలో భాగంగా ఈరోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రొమేనియా రాజధాని బుకరెస్ట్ చేరుకోనున్నారు.
4. ఈరోజు జాతీయ ప్రసార దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం.
5. భారత్, జింబాబ్వే పురుషుల టీ20 మూడు మ్యాచ్ ల సిరీస్ లోని తొలి మ్యాచ్ ఈ సాయంత్రం నాలుగున్నరకు ప్రారంభమవుతుంది.

---------------------------

**PM- YOUTH**

పరీక్షా పత్రాల లీకేజీకి పాల్పడిన వారిపై త్వరితగతిన కఠిన చర్యలు తీసుకునేందుకు వీలుగా, ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఈ మేరకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. దేశ యువత సంక్షేమం, వారి భవిష్యత్తు కంటే ముఖ్యమైనది మరొకటి లేదని ప్రధాని స్పష్టం చేశారు. విద్యార్థుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు ప్రభుత్వం వరుస చర్యలు తీసుకుంటోందని, యువత

భవిష్యత్తుకు హాని కలిగించేందుకు ప్రయత్నించే వారిని ఏమాత్రం ఉపేక్షించబోమని నరేంద్ర మోదీ తన సందేశంలో పేర్కొన్నారు.

**NSD**

-------------------------

**UNSC - INDIA- PAK**

సింధు నది జలాల ఒప్పందం సుస్పష్టమైనది, సమగ్రమైనదని పాక్ సీమాంతర ఉగ్రవాదానికి పాల్పడుతున్న నేపథ్యంలో ఇండస్ వాటర్ ట్రీటి గురించి చేస్తున్న వ్యాఖ్యలు అర్థరహితంగా మారాయని ఐక్య రాజ్య సమితికి భారత శాశ్వత ప్రతినిధి అంబాసిడర్ పర్వతనేని హరీష్ చెప్పారు.. సీమాంతర ఉగ్రవాదం దేశ విధానంగా వినియోగిస్తున్న పాక్ దుశ్చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు, సహకారం పరస్పర విశ్వాసం సాధ్యమయ్యే పరిస్థితులు కనిపించడం లేదని స్పష్టం చేశారు. ఐరాస భద్రతా సమితి ఉన్నత స్థాయి ఓపెన్ డిబెట్ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మాట్లాడిన హరీష్ అసత్య ప్రచారం ద్వారా పాకిస్తాన్ తన వాదాన్ని నమ్మించాలని చూస్తోందని విమర్శించారు. జమ్ము కశ్మీర్ కేంద్రపాలిక ప్రాంతం తొలినాళ్ల నుంచి ఇప్పటికి, ఎప్పటికి భారత్ లో అవిభాజ్య భాగమని చెప్పారు. రాజ్యాంగ పరమైన న్యాయ పరమైన ఈ నిజాన్ని పాక్ విస్మరించరాదని, భారత్ భూభాగాన్ని పాక్ అక్రమించడమే అసలైన సమస్య అని వ్యాఖ్యానించారు.

**S/B – P. HARISH**

**NSD**

-------------------------

**JAISHANKAR- ASEAN**

ఫిలిప్పిన్స్, మనిలాలో జరుగుతున్న 33వ ఆసియాన్ రిజనల్ ఫోరం మంత్రుల సమావేశంలో పాల్గొంటున్న మన విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఉగ్రవాదాన్ని తాము సహించబోమని, స్వతంత్ర్య సుహృద్భావ సమ్మిళిత సంబంధాలకే భారత్ ఓటు అని స్పష్టం చేశారు. సంక్లిష్ట ప్రపంచ పరిస్థితుల నడుమ ఇండో ఫసిపిక్ ప్రాంత రాజకీయ భద్రతా అంశాలను చర్చించే కీలక వేదికగా ఆసియాన్ రిజనల్ ఫోరం నిలుస్తోందని అన్నారు.

ఇన్ఫర్మేషన్ ఫ్యూజన్, సెంటర్ ఇండియన్ ఓషన్ రిజన్, ఇండో ఫసిపిక్ మారిటైమ్ డొమైన్ అవైర్ నేస్ వంటి పథకాల ద్వారా నౌకాయాన భద్రతను పెంపొందిస్తున్నామని ఆయా ప్రాంతాల్లో భారత నావికాదళం సేవల వల్ల పైరసీ, అక్రమ రవాణా మాదకద్రవ్యాల వ్యాపారం వంటి చర్యల కట్టడి సాధ్యమవుతుందని చెప్పారు. ప్రకృతి వైపరిత్యాలు సంభవించిన సమయంలో భారత్ ప్రభావిత దేశాలకు సహాయక బృందాలు, ఔషధాలు, వైద్యబందాలను పంపి మద్దతునిస్తోందని గుర్తు చేశారు. నిరాయుధికరణ, అన్వస్త్ర నిరోధం వంటి సుత్రాలు నీరుగారుతుండడం పట్ల ఆందోళన వ్యక్తం చేసిన జైశంకర్, సైబర్ క్రైమ్ సహా ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు బాధ్యతాయుతమైన ఆలోచనలతో కూడిన విధానమే సరైనదని అభిప్రాయపడ్డారు. ఆసియాన్ లో సమావేశాల నేపథ్యంలో డాక్టర్ జైశంకర్ బ్రూనై, పపావా న్యూగినె విదేశాంగ మంత్రులతో విడివిడిగా సమావేశమై చర్చలు జరిపారు.

**NSD**

**-------------------------**

**Kirti vardhan - Kyrgyz visit**

చోల్పోన్ -ఆటా నగరం వేదికగా నేడు ప్రారంభమయ్యే షాంగై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొనేందుకు మన విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ రెండు రోజుల కిర్గిస్తాన్ పర్యటన చేపడుతున్నారు. ఈ ఏడాది ఆగస్టు31, సెప్టెంబర్ 1వ తేదీల్లో జరగబోయే ఎస్ సి ఓ శిఖరాగ్ర సదస్సుకు ముందస్తుగా విదేశాంగ మంత్రుల సమావేశం ఏర్పాటయింది. ఈ సందర్భంగా కీలక రంగాల్లో సహకారం, ప్రాంతీయ అంతర్జాతీయ పరంగా ప్రాముఖ్యత కలిగిన అంశాలను విదేశాంగ మంత్రులు చర్చించడమే కాకుండా దేశాధినేతల తుది నిర్ణయాలు తీసుకునేందుకు అనువుగా పత్రాలను నిర్ణయాలను ఖరారు చేస్తారు.

**NSD**

**-------------------------**

**DAY PRESIDENT ROMANIA VISIT**

మూడు దేశాల పర్యటన తుది అంకంలో భాగంగా ఈరోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రొమేనియా రాజధాని బుకరెస్ట్ చేరుకోనున్నారు. కొట్రోచెని రాచభవనాన్ని చేరుకున్న సందర్భంలో రాష్ట్రపతికి అధికారిక లాంఛనాలతో స్వాగతించారు. రొమేనియా దేశ అధ్యక్షుడు నికుసోర్ డాన్ తో ప్రతినిధి స్థాయి చర్చలు జరిపిన అనంతరం పలు అవగాహన ఒప్పందాలపై ముర్ము సంతకాలు చేస్తారు. ఇక ఆ దేశ ప్రథమ మహిళ ఈ రాత్రి రాష్ట్రపతి గౌరవార్థం అధికారిక విందును ఏర్పాటు చేస్తున్నారు. రేపు భారత్, రొమేనియా వ్యాపార సభ్యులను, స్థానిక భారతీయ సమాజ సభ్యులను ఉద్దేశించి ముర్ము ప్రసంగిస్తారు. యూరోపియన్ యూనియన్ లో రొమేనియా భారత్ కు విలువైన భాగస్వామిగా కొనసాగుతోంది.

**NSD**

-------------------------

**NATIONAL BROADCASTING DAY**

ఈరోజు జాతీయ ప్రసార దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. 1927లో మన దేశంలో ఇదే రోజు తొలిసారిగా ఇండియన్ బ్రాడ్ క్యాస్టింగ్ కంపెనీ అధ్వర్యంలో బొంబే స్టేషన్ నుంచి తొలి రేడియో ప్రసారం జరిగింది. ఇక 1936 జూన్ 8న ఇండియన్ స్టేట్ బ్రాడ్ క్యాస్టింగ్ సర్వీస్ ఆల్ ఇండియా రేడియోగా రూపాంతరం చెందింది. దేశాభివృద్ధి, సాంస్కృతిక, వారసత్వ పరిరక్షణ, విద్యకు చెందిన అంశాలను ప్రజలకు అందజేయడంలో నాటి నుంచి నేటి వరకు రేడియో కీలక పాత్ర పోషిస్తోంది. దేశ స్వాతంత్ర్య పోరు ముమ్మరంగా కొనసాగుతున్న సమయంలో సమాచార వితరణ, ఐకమత్యాన్ని నిలపడంలో రేడియో పోషించిన పాత్ర మరువలేనిది. ఇక స్వాతంత్ర్యానంతరం అక్షరాస్యత పెంపొందింపు, ఆరోగ్యం, వ్యవసాయం తదితర కీలక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలోనూ రేడియో ప్రముఖ పాత్ర పోషించింది. 1956లో జాతీయ ప్రసార సంస్థకు ఆకాశవాణి అన్న పేరును ఖరారు చేశారు. సినీ  గీతాలు ప్రధానంశంగా ఎంతో ప్రజాధరణ చొరగొన్న వివిధ భారతి ఆకాశవాణి ఛైనెల్ 1957లో ప్రారంభమైంది. బహుజన హితాయ బహుజన సుఖాయ అన్న లక్ష్యంతో కొనసాగుతున్న ఆకాశవాణి సేవలు నేటి డిజిటల్ యుగంలో సైతం ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటుండడం విశేషం.

**NSD**

--------------------------
**CHANDRA SHEKAR AZAD**

స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాళులర్పించారు. వెన్నుచూపని ఆజాద్ ధైర్య సాహసాలను, అతులిత దేశభక్తిని దేశం ఎన్నడూ మరువజాలదని ఎందరో యువకులకు ఆజాద్ స్ఫూర్తిగా నిలిచారని సోషల్ మీడియా పోస్టులో మోదీ పేర్కొన్నారు.

తన జీవితాన్ని దేశానికి అర్పించిన మహనేత ఆజాద్ అని, మాతృభూమి దాస్యశృంఖలాలు విడిపించడమే పరమ లక్ష్యంగా పని చేసిన దేశభక్తుడని కేంద్ర హోం మంత్రి  అమిత్ షా తమ నివాళి సందేశంలో పేర్కొన్నారు.

ఆత్మ గౌరవం, ఆత్మ విశ్వాసం, జాతియత భావాన్ని ప్రతి భారతీయుడి గుండెలో ఆజాద్ మేల్కొల్పారని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ చెప్పారు.

**NSD**

--------------------------
**PM - TILAK**

లోకమాన్య బాలగంగాధర తిలక్ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు ఘన నివాళులర్పించారు. దేశంలో జాతియత భావాన్ని జాగృతం చేయడంలో తిలక్ తరతరాలకు తరగని స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. ప్రజల మధ్య సోదరభావాన్ని పెంపొందించడంలో, దేశ సంస్కృతి వ్యాప్తి కోసం ఆయన చేసిన కృషి అనుపమానమైందని మోదీ అన్నారు.

**NSD**

--------------------------
**IMD - WEATHER**

గుజరాత్, మధ్య మహారాష్ట్రల్లో ఈ రోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందంటూ భారత వాతావరణ శాఖ ఐఎండి రెడ్ అలర్ట్ జారీ చేసింది. అదే విధంగా తూర్పు రాజస్తాన్, మధ్యప్రదేశ్, కొంకణ్, గోవా, మణిపూర్, మిజోరాం, త్రిపుర, నాగాలాండ్ లోను భారీ నుంచి అతి భారీ వర్షాలు కురియవచ్చని తెలియజేసింది. రాయలసీమ, తమిళనాడు,

తెలంగాణ, విదర్భ సహా పలు రాష్ట్రాల్లో ఉరుములు, మెరుపులు ఈదుగాలులతో కూడిన వర్షాలు పడవచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది.

**NSD**

**-------------------------**

**CRICKET - INDIA-ZIMBABWE**

క్రికెట్ - భారత్, జింబాబ్వే పురుషుల టీ20 మూడు మ్యాచ్ ల సిరీస్ లోని తొలి మ్యాచ్ భారత కాలామానం ప్రకారం ఈ సాయంత్రం నాలుగున్నరకు ప్రారంభమవుతుంది. శ్రేయాస్ అయ్యార్ నేతృత్వంలోని భారత జట్టు ఇదే వేదికపై శని, ఆది వారాల్లో మిగత రెండు మ్యచ్ లు ఆడుతుంది. ఇరు జట్లు ఇప్పటికి టీ20 ఫార్మాట్ లో 14 సార్లు తలపడగా 11 మ్యాచ్ లలో విజయం సాధించి భారత్ పై చేయిగా ఉంది.

**NSD**

**-------------------------**

**COMMONWEALTH GAMES**

స్కాట్లాండ్ గాస్గో వేదికగా 23వ కానమ్ వెల్త్ గేమ్స్ ఈ రోజు ప్రారంభమవుతాయి. 10 రోజుల పాటు జరిగే ఈ పోటీలకు మన దేశం 125 మంది సభ్యులతో కూడిన క్రీడా బృందాన్ని పంపిస్తోంది.

**NSD**

**-------------------------**

**ANKIT** **DP-I** **23.07.2026**

**PM- YOUTH**

Prime Minister Narendra Modi today reiterated that nothing is more important than the welfare and future of youth of the country. In a social media post, Mr. Modi announced that the government will set up fast-track courts to ensure swift and stringent punishment for those involved in paper leaks. The Prime Minister said, he has directed the concerned authorities and officials to take all necessary steps in this regard. He asserted that those who try to harm the future of the youth will not be spared. He added that the decision has been taken as part of a series of measures to safeguard the interests of students.

**<><><> ANKIT/VISHNU/0928 HRS**

**SHUKLA MP-I 23.07.2026**

**PM - CHANDRA SHEKAR AZAD**

Prime Minister Narendra Modi today paid homage to Chandra Shekhar Azad on his birth anniversary. In a social media post, Prime Minister Modi said that his fearless courage and unwavering patriotism occupy a proud place in the history of India's freedom struggle. Mr Modi noted that Chandra Shekhar Azad motivated countless young Indians to devote themselves to the nation. He also said that Chandra Shekhar Azad's resolve continues to inspire generations.

**ARZOO/0752**

**SHUKLA MP-I 23.07.2026**

**PM - TILAK**

Prime Minister Narendra Modi today paid tributes to Lokmanya Tilak, Bal Gangadhar Tilak on his birth anniversary. In a social media post, Prime Minister Modi said that Bal Gangadhar Tilak was a towering figure of India's freedom struggle and he awakened the spirit of nationalism and inspired generations to dedicate themselves to the service of people. He also lauded Lokmanya Tilak saying that his efforts to make Indian culture popular and further the spirit of brotherhood were equally inspiring. Mr Modi said that Bal Gangadhar Tilak's writings gave people renewed confidence and furthered a spirit of pride.

**ARZOO/0748**

**SJ::KAVITA DP-II 23.07.2026**

**DAY PRESIDENT ROMANIA VISIT**

President Droupadi Murmu will reach Bucharest in Romania today, on the final leg of her three nation visit. After her arrival at the Cotroceni Palace, President Murmu will be accorded a guard of honour. She will hold delegation level talks with her Romanian counterpart Nicusor Dan. Several MoUs will be signed after the talks. The President of Romania and the first lady will host a state dinner in the honour of President Murmu today. Tomorrow, President Murmu will address India-Romania Business Forum

and have interaction with the members of the Indian community. Romania is a valuable partner in the European Union and with the conclusion of India-EU Free Trade Agreement, bilateral economic partnership will be strengthened further in the coming years.

**<<>>SUBHASHREE MOHAPATRA/ROMANIA/MAIL/0945 HRS**

**SHUKLA MP-II 23.07.2026**

**UNSC - INDIA- PAK**

India slammed Pakistan for deploying cross-border terrorism as a tool of state policy and reiterated that Kashmir will always remain an integral and inalienable part of India. The remarks were made by India's Permanent Representative to the United States, Ambassador P. Harish, at the High-Level Open Debate of the UN Security Council on Natural Resources Governance yesterday.

He slammed Pakistan for misusing a high-level debate to peddle its false narrative. He further asserted that the Union Territory of Jammu and Kashmir has always been, is, and will remain an integral and inalienable part of India, stating that this is the constitutional and legal reality Pakistan deliberately chooses to ignore. Ambassador Harish further said, the only outstanding issue with regard to Jammu and Kashmir is the naked aggression and illegal occupation of India's sovereign territory by Pakistan.

Speaking about the Indus Water Treaty, he doubled down on Islamabad for using cross-border terrorism as an instrument of State policy. Mr. Harish said that our position on the Indus Water Treaty remains clear and consistent. He noted that cooperation on the basis of mutual trust and goodwill cannot be expected when cross-border terrorism is regularly deployed as an instrument of State policy. In his concluding remarks, Envoy P. Harish urged Islamabad to solve its own internal problems before judging others.

**KAUMUDEE/ANI/0749**

**SJ DP-1**

**23.07.2026**

**JAISHANKAR- ASEAN**

India has called for zero tolerance against terrorism and reaffirmed its commitment to a free, open, inclusive and rules-based Indo-Pacific at the 33rd ASEAN Regional Forum (ARF) Ministerial Meeting in Manila, Philippines. Addressing the meeting, External Affairs Minister Dr S. Jaishankar said this forum remains an important platform for discussing political and security issues in the Indo-Pacific, particularly at a time of growing global complexities.

On maritime security, he said initiatives such as the Information Fusion Centre-Indian Ocean Region, the Indo-Pacific Maritime Domain Awareness initiative, and the deployment of Indian naval assets are helping counter piracy, trafficking and the narcotics trade while ensuring secure maritime commerce. Referring to the South China Sea, he underlined the need for a substantive, effective and legally binding Code of Conduct that is fully consistent with the 1982 UN Convention on the Law of the Sea and safeguards the legitimate rights of all users. Highlighting India's role in regional cooperation, the External Affairs Minister underscored the country's collaborative approach to disaster relief through sharing best practices, developing standard operating procedures and conducting joint exercises. He said India has actively contributed to disaster response by deploying field hospitals, search and rescue teams, and relief supplies. He added that India has recently supported rehabilitation efforts following cyclones in Sri Lanka, the Philippines and Jamaica, as well as earthquakes in Myanmar, Venezuela and Afghanistan.

Dr Jaishankar also called for greater international vigilance against the erosion of non-proliferation and disarmament norms. The Minister advocated a responsible, human-centric approach to artificial intelligence and deeper cooperation to tackle cybercrime.

**<><>ROHAN/AMAN/1051 HRS**

**SHUKLA DP-I 23-07-2026**

**KIRTI VARDHAN-KYRGYZ VISIT**

Minister of State for External Affairs Kirti Vardhan Singh will be on a two day visit to Kyrgyz Republic from today to participate in the Meeting of the Council of Foreign Ministers CFM of the Shanghai Cooperation Organisation SCO to be held in Cholpon-Ata city.

The SCO CFM Meeting is held in preparation for the SCO Leadership Summit, scheduled to be held in Bishkek on 31st August and 1st

September this year. The Foreign Ministers will review progress in key areas of SCO cooperation and exchange views on matters of regional and international significance. They are expected to finalize documents and decisions for adoption by the Heads of the State at the Bishkek Summit.

During the visit, Mr Singh is expected to hold bilateral meetings with counterparts from SCO Member States on the sidelines of the CFM.

**ANKIT/0915 HRS**

**SHUKLA MP-I 23.07.2026**

**IMD - WEATHER**

India Meteorological Department (IMD) has issued a red colour warning for very heavy to extremely heavy rainfall over parts of Gujarat and Madhya Maharashtra for today. According to IMD, East Rajasthan, Madhya Pradesh, Konkan, Goa, Manipur, Mizoram, Tripura and Nagaland may experience heavy to very heavy rainfall for the day. The weather agency has predicted heavy rainfall over Arunachal Pradesh, Meghalaya, Assam, Gangetic West Bengal, Bihar, Jharkhand, Chhattisgarh, Odisha, Telangana, Karnataka, Kerala, Mahe, Vidarbha, Saurashtra, Kutch, West Rajasthan, Punjab, Uttarakhand, Himachal Pradesh, Jammu and Kashmir and Ladakh till Sunday. The Met Department also forecast thunderstorms accompanied by lightning and gusty winds over Sikkim, Sub Himalayan West Bengal, Gujarat, Coastal Andhra Pradesh, Rayalaseema, Tamil Nadu, Puducherry, Karaikal, Andaman and Nicobar Islands during next two to three days.

**ARZOO/0640**

**CRICKET - INDIA-ZIMBABWE**

In Men's Cricket, first T20 International of three-match series between India and Zimbabwe will be played today in Harare. The match will begin at 4:30 PM Indian time. Shreyas Iyer-led India will play the second T20 on Saturday and the third match on Sunday at the same venue.

India hold a commanding advantage over Zimbabwe in the shortest format of the game. The two teams have faced each other 14 times in men's T20 Internationals, with India winning 11 matches and Zimbabwe three.